ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పరిశోధనకు సంబంధించి వ్యవస్థల్లో ఆటంకాలను గుర్తించి వాటిని తొలగించేందుకు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పథకాన్ని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రారంభిస్తారు.
3. దేశంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి అన్ని విధాలుగా తోడ్పాటునందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు.
4. మన దేశంలో 2030 సంవత్సరం నాటికి వార్షికంగా కోటి ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు జరిగే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా హైవే ల మంత్రి నితిన్ గడ్కరి చెప్పారు.

**EVE. PM-ANUSANDHAN:** అంతర్జాతీయ సమస్యలకు స్థానిక పరిష్కారాలు కనుగొనాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు . కొత్తగా ఏర్పాటైన అనుసంధా న్ జాతీయ పరిశోధన ఫౌండేషన్ తొలి పాలకమండలి సమావేశానికి న్యూఢిల్లీలో ఆయన ఈరోజు అధ్యక్షత వహించారు . పరిశోధనకు సంబంధించి వ్యవస్థల్లో ఆటంకాలను గుర్తించి వాటిని తొలగించేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు . పరిశోధన ఇప్పటికే ఉన్న సమస్యలకు కొత్త పరిష్కారాలు కనుగొనడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన అన్నారు . సంస్థలు, వ్యవస్థలను మెరుగుపరచాలని ప్రమాణీకరించాలి అంటూ ప్రధానమంత్రి పరిశోధన అభివృద్ధిలో ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఒక డాష్ బోర్డ్ రూపొందించాలని , ప్రతి రంగంలో నిపుణుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. పరిశోధన సృజనాత్మకత కోసం వనరుల వినియోగం ఏ విధంగా జరుగుతుందో శాస్త్రీయంగా పర్యవేక్షించాలని శాస్త్రజ్ఞులు తాము చేసే కృషికి పరిశోధనకు వనరుల కొరత ఉందని విశ్వాసం కలిగి ఉండాలని మోదీ చెప్పారు . అటల్ టింకరింగ్ ల్యాబ్స్ గురించి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈ ల్యాబ్ల ఆధునికీకరణ చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశం సందర్భంగా పాలకమండలి విశ్వవిద్యాలయాల్లో పరిశోధన ఇంకా ప్రారంభ దశలో ఉన్నచోట మెంటార్ షిప్ పద్ధతిన అగ్రశ్రేణిలో ఉన్న సంస్థలతో అనుసంధానం కల్పించాలని నిర్ణయించారు. 2020 జాతీయ విద్యా విధానంలో చేసిన సిఫారసు

మేరకు అనుసంధాన్ జాతీయ రీసర్చ్ ఫౌండేషన్ను ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయాలు కళాశాలలు పరిశోధన సంస్థలు ఆర్ అండ్ డి లేబరేటరీ లలో దేశవ్యాప్తంగా పరిశోధనకి సంబంధించిన ఒక ఫలాత్మకమైన సంస్కృతిని పెంపొందించేందుకు ఈ ఫౌండేషన్ చర్యలు తీసుకుంటుంది . దేశంలో శాస్త్రీయ పరిశోధనకు ఉన్నత స్థాయి వ్యూహాత్మక దిశ నిర్దేశించే కేంద్ర సంస్థగా ఏఎన్ఆర్ఎఫ్ పనిచేయనుంది.

NSD

**UAE-INDIA BUSINESS FORUM:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ భారత్ విజయ గాధలో ముఖ్యమైన భాగస్వామీ అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు అన్నారు . ముంబైలో ఈరోజు ప్రారంభమైన యునైటెడ్ ఎమిరేట్స్ భారత్ వాణిజ్య వేదికలో మాట్లాడుతూ ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ను ముఖ్యమైన భాగస్వామిగా గణిస్తారని రెండు దేశాల మధ్య వివిధ పర్యటనల ద్వారా వికసిత్ భారతి దార్శనికతను విస్తృతం చేయగలిగామని చెప్పారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రిత్వ మన వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖతో కలిసి ఈ వాణిజ్య వేదికను నిర్వహిస్తున్నాయి. వాణిజ్య వేదిక లో అబూదాభి యువరాజు Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan మంత్రులు పాల్గొన్నారు. రెండు దేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలు వివిధ రంగాల్లోని పునరులు కూడా ఈ వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ స్కూల్ భారత కంపెనీలకు మధ్య పది ఒప్పందాలపై సంతకాలు జరిగాయి . ఆరోగ్య సంరక్షణ , బయోటెక్నాలజీ , పునర్వినియోగ ఇంధనం, కృత్రిమ మేధస్సు, లాజిస్టిక్స్, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాలపై ఈ సదస్సులో చర్చిస్తున్నారు.

NSD

**PMSSY RAJIV RANJAN:** ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన పథకాన్ని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రారంభిస్తారు. మత్స్య రంగంలో ఉత్పత్తి ప్రాసెసింగ్ క్లస్టర్లకు నిబంధనలను కూడా ఆయన ఈ సందర్భంగా విడుదల చేస్తారు. 2024 25 ఆర్థిక సంవత్సరంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద చేపట్టి జాతీయ ప్రాధాన్యత ప్రాజెక్టుల గురించి కూడా ఈ కార్యక్రమంలో ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. మత్స్య శాఖ సహాయ మంత్రులు ఎస్పి సింగ్ బాగేల్ జార్జ్ కొరియన్ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల మధ్య విభాగాల ప్రతినిధులు లబ్ధిదారులు మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

NSD

**AMIT SHAH:** సైబర్ భద్రత జాతీయ భద్రతలో అంతర్భాగమని కేంద్ర ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు ఐదు వేల సైబర్ కమాండోలకు శిక్షణ ఇవ్వాలని భావిస్తుందని కేంద్ర హోం మంత్రి

అమిత్ షా తెలియజేశారు. భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు . భద్రత లేనిదే దేశంలో ప్రగతి సాధ్యం కాదని అందువల్ల భాగస్వాములందరూ కలిసి సరిహద్దులు లేని ఈ నేరాల పరిష్కారానికి కృషి చేయాలని అమిత్ షా చెప్పారు.

NSD

**GADKARI-EV:** దేశంలో విద్యుత్ వాహనాల అమ్మకాలు గణనీయంగా పెరుగుతున్నాయని రోడ్డు రవాణా హైవేల మంత్రి నితిన్ గట్కరి తెలియజేశారు. 2030 సంవత్సరం నాటికి వార్షికంగా కోటి ELECTRIC వాహనాల వరకు అమ్మకాలు జరిగే అవకాశం ఉందని ఆయన చెప్పారు . ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరుగుదల వల్ల ఐదు కోట్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఆయన తెలియజేశారు. న్యూఢిల్లీలో ఈరోజు భారత వాహన తయారీదారుల సంఘం 64వ వార్షిక సదస్సు సందర్భంగా మాట్లాడుతూ గడ్కరీ దేశంలో 30 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలను ఇప్పటికే రిజిస్టర్ చేశారని చెప్పారు . 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల పెరుగుదల 56% నాలుగు చక్రాల వాహనాల అమ్మకాల్లో 45% పెరుగుదల కనిపించిందని గడ్కరి తెలియజేశారు.

NSD

**AP-RAINS:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు , వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు 46 మంది మరణించగా, 1 లక్ష 96 వేల 100 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే 36 మంది, గుంటూరు జిల్లాలో ఏడుగురు, ఏలూరు జిల్లాలో ఇద్దరు, పల్నాడు జిల్లాలో ఒకరు మృతి చెందారు.

**TELANGANA CM:** దేశంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి అన్ని విధాలుగా తోడ్పాటునందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధిలో కూడా తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ రెండు రోజుల పర్యటనలో ఉన్న ఆర్థిక సంఘం చైర్మన్ అర్విింద్ పనగారియాతో ముఖ్యమంత్రి ఈ ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని వివరించారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్ గా మారిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం 6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే రుణాల సమస్యను పరిష్కరించేందుకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. రుణం లేదా అదనపు సహాయం అందించడంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కమిషన్ అధ్యయనం చేస్తుందని 16వ

కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా తెలిపారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన రాష్ట్ర ప్రణాళిక పట్ల కమిషన్ సంతృప్తి చెందినట్లు ఆయన చెప్పారు.

PN

**REV BJP HARYANA LIST:** హర్యానా శాసనసభ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ 21 మంది అభ్యర్థులతో మరొక జాబితాను ఈరోజు విడుదల చేసింది . జులాన అసెంబ్లీ స్థానంలో ఒలింపిక్ విజేత వినేష్ ఫోగాట్ కి పోటీగా పార్టీ కెప్టెన్ యోగేష్ బైరాగిని నిలబెట్టింది. అంతకుముందు పార్టీ 67 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది.

NSD

**J&K ELECTION SECURITY:** జమ్మూ కాశ్మీర్లో శాసనసభ ఎన్నికల సందర్భంగా సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్టు సరిహద్దు భద్రతా దళం ఇన్స్పెక్టర్ జనరల్ డికె బూరా చెప్పారు . చొరబాట్లు, ఆటంకాలు లేకుండా చూసేందుకు ఈ చర్య తీసుకుంటున్నట్లు జమ్మూ ఫ్రాంటియర్ ఇన్స్పెక్టర్ జనరల్ తెలియజేశారు. Doda జిల్లాలో మరో ఆరు జిల్లాల్లో మొత్తం 24 శాసనసభ సెగ్మెంట్లు ఉన్నాయి . దక్షిణ కాశ్మీర్లోనూ జమ్మూలోని చేనాబ్ లోయ ప్రాంతంలోనూ సెప్టెంబర్ 18 వ తేదీన మొదటి విడతలో పోలింగ్ జరగనుంది.

NSD

**BENGALURU- MYSORE RADIO:** కర్ణాటకలోని మైసూరు ఆకాశవాణి స్టేషన్ ఈరోజు 90వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటోంది. 1935 సెప్టెంబర్ 10వ తేదీన మైసూర్లో భారత తొలి ప్రైవేట్ రేడియో ప్రసార సంస్థ ప్రారంభమైంది. మహారాజా కాలేజీలో సైకాలజీ ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఎం వి గోపాలస్వామి తన నివాసంలో 30 ఓట్ల ట్రాన్స్మిటర్ ద్వారా ఈ రేడియో ఛానల్ ఏర్పాటు చే శఆరు. ప్రముఖ కర్ణాటక విధ్వంసుడు మైసూరు వాసుదేవాచార్య సంగీత కచేరితో ఈ రేడియో స్టేషన్ను ప్రారంభించారు . హెచ్ వి రామారావు 1942లో మైసూరు మహారాజా ఈ రేడియో ట్రాన్స్మిటర్ను స్వాధీనం చేసుకున్నారు . డాక్టర్ గోపాలస్వామి తరువాత ప్రముఖ రచయిత నారాయణ కస్తూరి కొన్నాళ్లు ఈ రేడియో స్టేషన్ నడిపారు రేడియో స్టేషన్కు ఆకాశవాణి అని పేరు పెట్టినది నారాయణ కస్తూరి మైసూరు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న రేడియస్టేషను 1950లో ఆల్ ఇండియా రేడియో నెట్వర్క్ బదిలీ చేశారు. ఉదయం 55 నిమిషాల నుంచి రాత్రి 11 గంటల ఐదు నిమిషాల వరకు కార్యక్రమాలు ప్రసారం చేయాలన్న నిర్ణయంతో పాటు విద్యార్థులకు ప్రత్యేకంగా విద్యా కార్యక్రమాలు ప్రసారం చేయాలని దక్షిణ భారతదేశంలో హిందీ పాఠాలు తొలిసారిగా ప్రసారం చేయాలన్న నిర్ణయాలు తీసుకున్న ఘనత మైసూర్ ఆకాశవాణి కేంద్రానికి చెందుతుంది.

NSD

Prime Minister Narendra Modi has stressed on finding local solutions for the global problems. The Prime Minister today chaired the first Governing Board meeting of the newly formed Anusandhan National Research Foundation in New Delhi. During the meeting, the Prime Minister asked to identify those obstacles which are hindering the path of the research ecosystem and take steps to remove these problems. He said research should focus on finding new solutions to existing problems. The Prime Minister stressed upon the need for scientific monitoring of utilisation of resources for research and innovation. He said, the scientific community should have faith that there will be no dearth of resources for their endeavours.

**<><><>**

**UAE-INDIA BUSINESS FORUM**

Union Commerce and Industry Minister Piyush Goyal today said that the relationship between UAE and India can be termed as Owner’s Pride and Neighbour’s Envy. He was addressing the UAE-India Business Forum, which was kicked off in Mumbai today. He added that Prime Minister Narendra Modi regards the UAE as an important partner in India’s growth story. He said the vision of ‘Vikasit Bharat’ is encompassed in several visits and exchanges between the two countries. Organised by the UAE’s Ministry of Economy in collaboration with the UAE Embassy and India’s Ministry of Commerce and Industry, the UAE-India Business Forum witnessed the presence of Crown Prince of Abu Dhabi, Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan and other cabinet ministers of UAE. It also saw participation from industry leaders and sector experts from UAE and India. During this event, exchange of ten Agreements also took place between UAE and Indian Companies. The theme of the forum is “Beyond CEPA: Innovation and Future-Ready Economies”. It will focus on the potential of healthcare, biotechnology, renewable energy, sustainability, AI, logistics and supply chains, and agricultural technology.

**<><><>**

Union Home Minister Amit Shah has described cybersecurity as an integral part of national security saying the Centre has planned to train five thousand cyber commandos in the next five years to deal with cybercrime. He stated this today while addressing the first foundation day celebration of the Indian Cyber Crime Coordination Centre (I4C) in New Delhi. Mr. Shah underlined that the country's progress is not possible without cybersecurity. He asked all stakeholders to come together to deal with this menace as cybercrime has no boundary.

**<><><>**

Road Transport and Highways Minister Nitin Gadkari said that the country is witnessing significant growth in sales of electric vehicles and it is expected to touch one crore annual sales figure by the year 2030. He said, growth in sales of electric vehicles will generate five crore jobs. While addressing the 64th Annual Convention of Society of Indian Automobile Manufacturers in New Delhi today, Mr Gadkari informed that nearly 30 lakh EVs are registered in the country. He said, 45 percent growth in

sales of EV four wheelers, and 56 percent in EV two wheelers have been witnessed in the financial year 2023-24.

**<><><>**

BJP today released another list of 21 candidates for the ensuing Haryana assembly polls. The party has pitted Captain Yogesh Bairagi against Olympian Vinesh Phogat from Julana assembly seat. Krishna Gahlawat will contest from Rai seat. Bimla Chaudhary will fight form Pataudi and Pradeep Sangwan from Baroda assembly seat. Naseem Ahmed has been fielded from Ferozepur Jhirka and Airaz Khan is the party candidate from Punahana assembly seat. Earlier, party had released a list of 67 candidates.

**<><><>**

The Mysore Akashvani radio station in Karnataka is celebrating its 90th anniversary today. On September 10, 1935 Radio Mysore was born as India's first private radio broadcaster. The Professor of Psychology in the Maharaja's college, Dr M V Gopalaswamy set up the 30 watts transmitter at his residence. The radio station was launched with the performance of legendary Carnatic musician and composer Mysore Vasudevacharya accompanied by HV Rama Rao on violin and Venkatesh Devar on the Mridangam.